తలంబ్రాలతో దోసిళ్ళు తనువందాల దోపిళ్ళు.. కందిన అందపు కావిళ్ళు కన్నె బుగ్గలో కావళ్ళు..

దోసిల్లెత్తిన చేతుల చాటున దోచక తప్పని దూర సొగసులు

దోపిడి చూపుల రాపిడి తగిలి దోబూచాడిన లేత సిగ్గులు

కలువ వచ్చే చేయి కలువ పూమొక్క కలుపు కున్న వేళ్ళు చంద్ర కిరణాలు

కలవరించే కన్ను కమల పూరేకు కన్ను కలిపే చూపు సూర్య కిరణాలు

పుట్టింటి పూబంతి పుణ్యాల రాసి అత్తింటి కెళ్లేటి ఆ ఘడియలోన

అప్పగింతల వేల ఉప్పొంగి వచ్చే కన్నవారి ప్రేమ కన్నీటి గంగ

కట్టుకున్న ప్రేమ కడలేని కడలి ఆకడలిలో గంగ కలిసేటి వేల

మమతలన్ని కలిసి మౌన రాగాలు శ్రీనాథ కవి రాజు కావ్యమృతాలు

సిరి నీవే రావమ్మా చిగురాకు రెమ్మ హరి లాంటి అబ్బాయే దొరికాడు లేమ్మ

పుట్టింటి వారింటి పుణ్యా కొమ్మ అత్తింట కుడికాలు పెట్టి రావమ్మా

www.telugulyrics.org